జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



నిజామాబాద్ గురువారం 28 మే 2026 సంపుటి : 16 సంచిక : 113 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఫోటోలకే హాజరు..
# పనికి డుమ్మా!

బిచ్కుంద (ప్రజాజ్యోతి) 27 మే

మద్నూర్ మండలం పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పని చేయకుండా కేవలం ఉదయం, మధ్యాహ్నం చీవీమీ ఫోటోలు దిగి హాజరు నమోదు చేసుకొని ప్రభుత్వ డబ్బులు దోచుకుంటున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పనికి వెళ్లిన కూలీలు ఉదయం ఫోటో దిగిన వెంటనే ఇంటికి వెళ్లిపోతూ, మధ్యాహ్నం మళ్లీ ఫోటో కోసం మాత్రమే హాజరవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఉదయం వెళ్లిపోయిన కూలీలకు మధ్యాహ్నం ఫోటో కోసం ఫీల్డ్ అసిస్టెంట్లే ఫోన్లు చేసి పిలిపిస్తున్నారన్న సమాచారం బయటకు వస్తోంది.ఎండ తీవ్రత పెరుగుతున్నా... కొంతమంది కూలీలు అసలు పని చేయకుండానే తప్పుడు హాజరు నమోదు చేసి వేతనాలు పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఉపాధి హామీ పథకం అసలు ఉద్దేశ్యమే ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. ఇక ఎండ తీవ్రత పెరుగుతున్నా పని ప్రదేశాల్లో కూలీలకు మజ్జిగ, ా=ూా ప్యాకెట్లు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కూలీల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేసున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో
# రైతుల బతుకులు ఆగమాగం



రైతులు పండించిన పంటలను కొనుగోలు లో జాప్యం ఎందుకు

నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

మాజీ జెడ్పిటిసి పడిగెల డిమాండ్

## బక్రీద్
## పండుగ నేపథ్యంలో
# అప్రమత్తంగా విధులు నిర్వహించాలి




బిక్నూర్ టోల్‌ప్లాజా చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర

# వరి గడ్డి దహనం వల్ల తీవ్ర నష్టాలు -- రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)** మే. 27 ఇందల్వాయి మండలంలోని రైతులు వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిన గడ్డిని తగులబెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సూచించారు. వరి అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత దెబ్బతింటుందని, పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతుందని తెలిపారు.
వరి గడ్డి దహనం కారణంగా నేలలో ఉండే సేంద్రియ కార్బన్, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు నశిస్తాయని పేర్కొన్నారు. ఒక్క టన్ను గడ్డి దహనం చేస్తే సుమారు 5 - 7కిలోల నత్రజని, 2-3 కిలోల భాస్వరం, 15- 20 కిలోల పొటాష్,గంధకం 1 -1.5 కిలోలు నష్టపోతాయని తెలిపారు. దీని వల్ల భూమి ఉత్పాదకత తగ్గి, భవిష్యత్తులో ఎరువుల ఖర్చు పెరుగుతుందని చెప్పారు. అలాగే గడ్డి కాల్చడం వల్ల కార్బన్ డయాక్సైడ్, మీథేన్, కార్బన్ మోనాక్సైడ్ వంటి హానికర



వాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. ఈ పొగ వల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలు, కంటి మంటలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. గడ్డి దహనం వల్ల భూమిలో ఉండే సూక్ష్మజీవులు, మిత్ర కీటకాలు నశించి నేల ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ముఖ్యంగా భూమిలోని తేమ తగ్గిపోవడంతో పాటు, నేల గట్టిపడి పంటల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. రైతులు వరి అవశేషాలను కాల్చకుండా యంత్రాల సహాయంతో నేలలో కలపడం, పశు వులకు మేతగా వినియోగించడం, కంపోస్టు తయారీకి ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారాన్ని కాపాడేందుకు ప్రతి రైతు బాధ్యతగా వరి గడ్డి దహనాన్ని నివారించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ కోరారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఎస్ఐలకు, సీఐలకు దిశా నిర్దేశం చేసిన ఐపీఎస్ సాయి చైతన్య

**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 27** పోలీసు కమిషనర్ కార్యాలయం
నిజామాబాద్ ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్బక్రీద్ పండుగ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి
పాత నేరస్థులపై నిఘా పటిష్ఠము చేయాలి
చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు
నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై ఆర్మూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో లిగౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్.,లిసమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓ లు ,ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.
ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్,చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.విద్యాసంస్థలు , బస్టాండ్లు, రైల్వే






స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.అలాగే పేకాట , గుట్కా,ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.
సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు.
చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏ.సి.పి జె. వెంకటేశ్వర్ రెడ్డి, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ,భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ , ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి , భీంగల్ ఎస్.ఐ సి.హెచ్ తిరుపతి , ముప్కాల్ ఎస్.ఐ కిరణ్ పాల్, మెండోరా ఎస్.ఐ జె.సుహాసిని, ఏర్గట్ల ఎస్.ఐ పి.రాజేశ్వర్ , బాల్కొండ ఎస్.ఐ కే. శైలేందర్, కమ్మర్ పల్లి ఎస్.ఐ జి.అనిల్ రెడ్డి , మోర్తాడ్ ఎస్.ఐ శ్రీ బి.రాము , వేల్పూర్ ఎస్.ఐ బి. సంజీవ్ , నందిపేట్ ఎస్.ఐ శ్యామ్ రాజ్ , ఆర్మూర్ ఎస్.ఐ-1 రజనీకాంత్ , ఆర్మూర్ ఎస్. ఐ -2 కే. వినయ్ కుమార్ మరియు ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జవహర్ లాల్ నెహ్రూ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 27:** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం నెహ్రూ పార్కు లోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశారని,స్వాతంత్ర్య ఉద్యమంలో కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర కీలకమని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు గుండు పిన్ను కూడా తయారు చేయలేని స్థితిలో ఉన్న దేశం ఈ రోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంది అంటే అది నెహ్రూ గారి దూరదృష్టి వల్లనే అని,ఆయన చేసిన సంస్కరణలు దేశ ప్రజలు మరిచిపోలేరని అన్నారు.దేశంలో పారిశ్రామిక రంగానికి




ప్రాధాన్యత భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారని,వ్యవసాయ రంగం కొరకు ఆయకట్టలు నిర్మించారని దానికి భాక్రనంగళ్ వంటి ప్రాజెక్టులు ఉదాహరణ అని,నిజామాబాద్ జిల్లాలో కూడా శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మించి జిల్లా ప్రజలకు సాగు,త్రాగు నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.యువతకు మెరుగైన విద్య కొరకు ఐఐటీ లు, శాస్త్రీయ పరిశోధన సంస్థలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశానికి సేవలు అందించిన నెహ్రూ గారు 1964 మే 27 న కన్ను మూసారని,ఆయన చేసిన సేవలు జిల్లా ప్రజలు ఎన్నటికి మరువలేరు అని,ఆయన చూపిన మార్గంలో యువకులు నడిచి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ నాయకులు నెహ్రూ గారిని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని,ఆకాశంపై ఉమ్మివేస్తే ఆది వారిపైనే పడుతుంది అని బీజేపీ నాయకులు గమనించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్, కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,కార్పొరేటర్ నరేందర్, శివ చరణ్, జిల్లెల రమేష్,మల్యాల గోవర్ధన్,కోనేరు సాయి కుమార్,ఆడే

# కాంటా పెట్టడం లేదని అన్నదాతల ఆగ్రహం -రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో

**నాగిరెడ్డిపేట్,మే27(ప్రజాజ్యోతి):** ధాన్యం కొనుగోలులో తాత్సారంపై రైతులు మండిపడుతున్నారు. గత పదిరోజుల నుంచి తూకం పెట్టక పోవడంపై కన్నెర్ర చేస్తున్నారు. సర్కార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరును నిరసిస్తూ బుధవారం నాగిరెడ్డిపేట మండలంలోని కన్నారెడ్డి గ్రామా రైతులు రోడ్డెక్కి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధాన్యం బస్తాలను తగులబెట్టారు.యాసంగిలో పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకు చేర్చాలంటే రైతుకు తల ప్రాణం తోకకు వస్తోందని కన్నారెడ్డి గ్రామంలో తాండూర్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,కానీ తూకం వేయడంలో జాప్యం జరుగుతుందని, లారీలు రావడం లేదని సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు.గత నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కోసం రేయింబవళ్లు పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పండించిన ధాన్యం ధాన్యం రైస్ మిల్లులకు చేర్చాలంటే అరిగోస పడాల్సి వస్తుందని పేర్కొన్నారు.మంగళవారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయ్యింది.కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లు తడిసిపోయాయి .ధాన్యం ఆరబెట్టేందుకు ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే తూకం వేసిన ధాన్యాన్నితరలించాలని,మిగతా ధాన్యాన్ని తూకం వేయాలని



డిమాండ్ చేశారు .విషయం తెలుసుకున్న పోలీసులు,ఎల్లారెడ్డి ఆర్డీవో రోడ్డ ప్రభాకర్,తహాశీల్దార్ బిక్షపతితో కలిసి రైతుల వద్దకు చేరుకొని రైతుల సమస్యను తెలుసుకొని,రైతులతో మాట్లాడి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు లారీలను ఏర్పాటు చేస్తామని,లారీల సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని తెలుపడంతో రైతులు ధర్నాను విరమించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గంటలపాటు ఆందోళన చేపట్టడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ సాయిలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పెద్ద చెరువు కబ్జాపై బుధవారం రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గారిని హైదరాబాదులో తన నివాసంలో కలవడం జరిగింది. చెరువు కబ్జా విషయమై ఎమ్మెల్యే గారితో వివరంగా చర్చించి. కబ్జాకు గురైన శికం భూమిని వెంటనే సర్వే నిర్వహించి ఫెన్సింగ్ వేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. చెరువు కబ్జాకు గురవుతోందని వెంటనే రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువును పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే జరుగుతున్నప్పుడు అందరూ సహకరించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్ ఉప సర్పంచ్ వీడీసీ సభ్యులు శాలువా బొకేతో సన్మానించారు. గ్రామంలోని వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకని గంగమని గంగారం. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. వీడిసి అధ్యక్షులు మహేందర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్. వీడిసి సభ్యులు హనుమంతు జితేందర్ రాశుల సత్యం లోకల్ పెద్ద గంగారం తదితరులు పాల్గొన్నారు

# ఇందల్వాయి శాండీ మార్కెట్ (ఎద్దుల మార్కెట్) వద్ద ప్రత్యేక తనిఖీలు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే.** 27 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయిలో ప్రతి బుధవారం ఎడ్ల అంగడి జరుగుతున్న నేపథ్యంలో బక్రీద్ సందర్భంగా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించిన ఏసీపీ ప్రకాష్ బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ శ్రీ ప్రకాష్ గారు శాండీ మార్కెట్ (ఎద్దుల మార్కెట్) వద్ద తనిఖీలు చేపట్టి, పశువుల కొనుగోలు--అమ్మకాల వివరాలు, రవాణా పత్రాలు అనుమతులను పరిశీలించారు. అనంతరం ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేసి, అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల రవాణా సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా రవాణా చేయరాదని సూచించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని అవగాహన కల్పించారు. బక్రీద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని ఏసీపీ ప్రకాష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి ఎస్సై సందీప్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి విగ్రహ ఆవిష్కరణ

**ఇందల్వాయి, మే 27,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి విగ్రహ ఆవిష్కరణ నేడు అత్యంత ఘనంగా జరిగింది. గతంలో సమాజ సేవకుడిగా, ప్రజా నాయకుడిగా ఎంతో మందికి సేవలందించిన ఆయన.. ప్రజల గుండెల్లో చెరగని




ముద్ర వేశారు. ?తాము ఎంతోగానో అభిమానించే నాయకుడు నేడు తమ మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకార్థం ఇమ్మడి గోపి స్వంత వ్యవసాయ క్షేత్రంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి లింగాపూర్‌తో పాటు చుట్టుపక్కల పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు, గ్రామస్తులు తరలివచ్చి ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలను స్థానికులు కొనియాడారు.

# సిర్నాపల్లి గ్రామంలో సెన్సెక్స్ ఫీల్డ్ వర్క్ ను పరిశీలించిన ఎమ్మార్వో బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని చిన్న పెల్లి గ్రామంలో జరుగుతున్న సెన్సెక్స్ ఫీల్డ్ వర్క్ సర్వేను ఫీల్డ్ ఆఫీసర్ ఎమ్మార్వో బాలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన అధికారంతో సమావేశమై పనితీరుపై సూచనలు చేశారు. అనంతరం ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పూర్తి వివరాలు సేకరించాలని రికార్డులను కచ్చితంగా నిర్వహించాలని సూపర్వైజర్ శ్రీనివాస్ కు సూచించారు. అలాగే ఎనిమినేటర్ ముజాహిత్తో మాట్లాడుతూ వివరాలు నమోదు విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా రికార్డు మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చరణ్ పి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారికి సూచించారు.

## గిరిజన రైతుల పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి : రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్‌కు వినతి



**సిరికొండ (ప్రజా జ్యోతి) మే 27** : సిరికొండ మండలంలోని గిరిజన రైతులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని జంగిలోడి తండా సర్పంచ్ ముఖ్య గంగాధర్ నాయక్ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ఆధ్వర్యంలో గిరిజన రైతులతో కలిసి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సిరికొండ మండలంలోని పలు గిరిజన తండాల్లో రైతులకు పోడు భూముల పట్టాలు ఉన్నప్పటికీ అధికారులు బోరుబావులు వేయకుండా అడ్డుకుంటున్నారని, దీంతో వర్షాధార పంటల సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండలంలోని అనేక గ్రామాల్లో అసైన్డ్ భూముల సమస్యలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు వాటిని పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వివరించారు.సమస్యలపై స్పందించిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అతి త్వరలో జిల్లాలో అధికారులతో, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్ నాయక్‌తో పాటు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## సిరికొండలో ఓటరు జాబితా ప్రక్షాళన పై రాజకీయ పార్టీలకు అవగాహన సదస్సు



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 27** సిరికొండ మండలం కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు తహసిల్దార్ రవీందర్రావు మాట్లాడుతూ 2002 ఓటర్ జాబితాతో పోల్చి 2026 నాటికి ఉన్న డబుల్ ఓటర్లు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలు పరిశీలించి పారదర్శకమైన సరికొత్త జాబితాను రూపొందించా డమే ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశ్యం అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓటరు జాబితా ప్రక్షాళన పారదర్శకంగా నిర్వహించాలి : తహసీల్దార్ రవీందర్‌రావు





**సిరికొండ (ప్రజా జ్యోతి) మే 27 :** సిరికొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్‌రావు మాట్లాడుతూ ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.2002 ఓటరు జాబితాతో పోల్చి 2026 నాటికి డబుల్ ఓటర్లు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను గుర్తించి సరికొత్త ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా కీలకమైనదని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్ నల్లమట్టి లారీలతో ప్రజలకు ప్రాణాపాయం.



( ప్రజాజ్యోతి, నందిపేట్ ) నందిపేట్ మండలం నుంచి జిల్లా లోని పలు గ్రామాలకు మాత్రమే కాకుండా ఇతర జిల్లాలకు సైతం నల్లమట్టి భారీగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల పేరుతో జరుగుతున్న ఈ దందాలో దళారులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఓవర్‌లోడ్‌తో వెళు _న్న లారీల నుంచి రోడ్డుపై మట్టి పడిపోవడంతో బైక్ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారులు దెబ్బతింటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం



**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 27 :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు.

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.ద

## మెండోరా మండల విఓఏ లకు ఏపీఎం, సీసీల మద్దతూలి



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 27** నిజామాబాద్ మెండోరా తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన విఓఏల సమ్మె నేటితో మూడవ రోజుకు చేరింది. ఈ సందర్బంగా మండల ఐకేపీ అధికారి గంగరాజు, సీసీలు అన్నపూర్ణ, ప్రణిత,బాల్ రాజు మరియు మండలంలో ఓబీలు కలిసి విఓఏ సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం మెండోరా విఓఏల మండల అధ్యక్షురాలు కళావతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలను మేము అధికారంలోకి వస్తే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇదే విషయంపై ప్రభుత్వంతో పలుమార్లు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ (సీతక్క) అసెంబ్లీ సాక్షిగా వివోఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు.వీఓఏ ల కుటుంబాలకు 26 వేల రూపాయల వేతనాన్ని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ఈరోజు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత 18,000 మంది వివోఎలా బ్రతుకులు మారుతాయని కోటి ఆశలతో ఎదురుచూడడం జరిగింది.కానీ గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రిగా ఉంటూ, ప్రభుత్వం ఏర్పడి రెండు మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం సమస్యలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వంలో పని భారము తక్కువ ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తా ఉంది. కానీ ఆ కోటి మంది బతుకులను బాగు చేసే విఓఏలకు మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేదు. పనుల మీద పనులు చెబుతూ పని భారాన్ని పెంచుతుంది తప్ప వేతనాలు పెంచడం లేదు. మొన్నటికి మొన్న సెర్ప్ సీఈఓ గ్రామ సంఘాలు లాభాల్లో ఉంటే అందులో నుండి 25 వేల వరకు వేతనము తీసుకోవచ్చని సమ్మెను నీరుగార్చడం కొరకు జీవోను ఇవ్వడం జరిగింది. ఈరోజు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న అంశాలు.

1) వివో ఏ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.
2) సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నామని మా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీఎం గంగరాజును కళావతి కోరారు.

## సిర్నాపల్లి ఇండియన్ బ్యాంక్‌లో తీవ్ర నగదు కొరత: ఖాతాదారుల అవస్థలు



**?ఇందల్వాయి , మే 27, ( ప్రజా జ్యోతి ):** మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ఇండియన్ బ్యాంక్ శాఖలో గత నెల రోజులుగా తీవ్ర నగదు కొరత ఏర్పడటంతో స్థానిక మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు మరియు ఇతర అవసరాలకు సంబంధించిన డబ్బులు తమ ఖాతాల్లో జమ అయినప్పటికీ, బ్యాంకుకు వస్తే నగదు లేదంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?దూర ప్రాంతాల నుండి రూపాయి ఖర్చు చేసుకొని బ్యాంకుకు వస్తే, సరిపడా డబ్బులు లేవనే కారణంతో రోజుకు కేవలం 5,000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. ఆ మొత్తమైనా అందరికీ దక్కడం లేదని, చాలా మంది ఖాళీ చేతులతో వెనుదిరగాల్సి వస్తోందని మండిపడుతున్నారు. నెల రోజులుగా ఈ సమస్య వేధిస్తున్నా బ్యాంక్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

?వ్యవసాయ పనులు, అత్యవసర వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాలకు డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సిర్నాపల్లి ఇండియన్ బ్యాంకులో సరిపడా నగదు నిల్వలు అందుబాటులో ఉంచాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందల్వాయి లో వివో ఏల నిరాహార దీక్ష మూడో రోజుకు చేరింది

కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద వివోఏలు చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు విధులు నిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. అదేవిధంగా 58 జీవోను వెంటనే రద్దు చేయాలని పనికి తగిన పారితోషకం ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్రిక్తవం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరళ కవిత లావణ్య సువర్ణ కిషన్ రాధిక భాగ్య సప్న అజిత పాల్గొన్నారు

## తై బజారును కొనసాగిస్తున్న గంగారాం తండా గ్రామపంచాయతీ



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి వారం నిర్వహించే పశువుల సంతకు ఇరుపక్కల గ్రామాల నుంచి పశువులు కొనేవారు అమ్మేవారు ఈ సంతకు వస్తూనే ఉంటారు ఎవరైనా అమ్మేవారు ఉన్నా కొనేవారు ఉన్నా గ్రామపంచాయతీ సిబ్బందిని కలిస్తే వారికి తై బజార్ యొక్క రిసిప్ట్ అందిస్తారని సర్పంచ్ సంగీత దిలీప్ తెలిపారు యధావిధిగా పాత పద్ధతిలోనే పశువులను పరిశీలించి పంపడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం తీసుకోవాలని సర్పంచ్ సంగీత దిలీప్ అన్నారు అనంతరం ఉప సర్పంచ్ ధూమ నాయక్ మాట్లాడుతూ కచ్చితంగా గ్రామ పంచాయతీ నుంచి రిసిప్ట్ పొందాలని ధూమ నాయక అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గణేష్ బాబులాల్ పంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీ జాస్మిన్ కారబర్ శీను కందరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్ పాల్ దంపతులు..



**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 27:** కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దంపతులు బుధవారం పెళ్లిరోజును పురస్కరించుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరు వాసులు సుఖ శాంతులతో .. ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే రైతుల కష్టాలు దూరం చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు



**నిజామాబాద్, ప్రజాజ్యోతి మే 27 :** బక్రీద్ వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు గురువారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు:ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని సూచన



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి)మే** 27 ముస్లిం లు అత్యంత పవిత్రంగా జరుపుకునే బక్రీద్ వేడుకను పురస్కరించుకుని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు గురువారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# జవహర్ లాల్ నెహ్రూ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 27:నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం నెహ్రూ పార్కు లోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశారని,స్వాతంత్ర్య ఉద్యమంలో కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర కీలకమని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు గుండు పిన్ను కూడా తయారు చేయలేని స్థితిలో ఉన్న దేశం ఈ రోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంది అంటే అది నెహ్రూ గారి దూరదృష్టి వల్లనే అని,ఆయన చేసిన సంస్కరణలు దేశ ప్రజలు మరిచిపోలేరని అన్నారు.దేశంలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారని,వ్యవసాయ రంగం కొరకు ఆయకట్టలు నిర్మించారని దానికి భాక్రనంగళ్ వంటి ప్రాజెక్టులు ఉదాహరణ అని,నిజామాబాద్ జిల్లాలో కూడా శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మించి జిల్లా ప్రజలకు సాగు,త్రాగు నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.యువతకు మెరుగైన విద్య కొరకు ఐఐటీ లు, శాస్త్రీయ పరిశోధన సంస్థలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశానికి సేవలు అందించిన నెహ్రూ గారు 1964 మే 27 న కన్ను మూసారని,ఆయన




చేసిన సేవలు జిల్లా ప్రజలు ఎన్నటికి మరువలేరు అని,ఆయన చూపిన మార్గంలో యువకులు నడిచి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ నాయకులు నెహ్రూ గారిని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని,ఆకాశంపై ఉమ్మివేస్తే ఆది వారిపైనే పడుతుంది అని బీజేపీ నాయకులు గమనించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్, కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,కార్పొరేటర్ నరేందర్, శివ చరణ్, జిల్లెల రమేష్,మల్యాల గోవర్ధన్,కోనేరు సాయి కుమార్,ఆడే ప్రవీణ్,రాజ్,ముశ్ష పటేల్, శేఖర్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగు అనంతరం అవశేషాలను కాల్చవద్దు



అలాగే నేలలోనే కుళ్లబెట్టి భూసారాన్ని పెంచండి
రైతులకు మండల వ్యవసాయ అధికారి సూచన



**ఏర్గట్ల, ప్రజా జ్యోతి, మే27 :** ఏర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన కానగర్తి గంగారాం అనే రైతు వారి పొలంలో వరి గడ్డిని నేలలో కలియదున్నడం పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ రైతు పొలం సందర్శించిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ తోటి రైతులకు మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ పలు సూచనలు చేశారు. రాబోయే పంటల దిగుబడులు, నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా రైతులు వరి కోత అనంతరం పొలాలలో మిగిలే గడ్డి, తొట్లను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు. వరి మిగులు అవశేషాలను కాల్చడం వల్లన నేలలోని ఉపయోగకర సూక్ష్మజీవులు నశిస్తాయని,భూసారం తగ్గి గాలిలో కాలుష్యం పెరుగుతుంది పర్యావరణానికి హాని కలుగుతుందనీ తద్వారా తదుపరి పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుంది ఆయన అన్నారు.అందువల్ల రైతులు వరి గడ్డిని పొలంలోనే కుళ్లబెట్టి సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని సూచించారు.

వరి అవశేషాలను త్వరగా కుళ్లబెట్టే విధానంలో భాగంగా

వరి గడ్డిని చిన్న ముక్కలుగా చాప్ చేయాలనీ

పశువుల ఎరువు మిశ్రమం లేదా జీవామృతం పిచికారీ చేయాలనీ

అవసరమైన తేమ ఉండేలా నీరు ఇవ్వాలనీ

15--20 రోజుల వ్యవధిలో కలియబెట్టాలనీ సూచించారు.

ఈ విధానం ద్వారా భూమిలో సేంద్రియ కార్బన్ పెరుగుతుందనీ

భూసారం మెరుగుపడి

రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందని పంట దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు.

రైతులు వరి గడ్డిని కాల్చకుండా భూమిలోనే వినియోగించి సుస్థిర వ్యవసాయానికి సహకరించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. ఈ క్షేత్ర సందర్శనలో సాయి సచిన్, వ్యవసాయ విస్తరణాధికారి, రైతు కానగర్తి గంగారాం పాల్గొన్నారు.

# బక్రీద్ బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలి..

నేరాలపై ఉక్కుపాదం మోపాలి : సీపీ సాయి చైతన్య

**బాల్కొండ (ప్రజా జ్యోతి) మే 27 :** బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, నేరాల నియంత్రణలో ఎలాంటి అలసత్వం సహించబోమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. చెక్‌పోస్టుల వద్ద 24 గంటల తనిఖీలు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ డివిజన్‌లో పెండింగ్ కేసుల పురోగతిపై బుధవారం ఆర్మూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏసీపీ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

పాత నేరస్తులు, రౌడీషీటర్లు, బెయిల్‌పై విడుదలైన వారిపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు





అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో బ్లాక్‌స్పాట్లు గుర్తించి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి వాటిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ జె. వెంకటేశ్వర్ రెడ్డి, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ పి. సత్యనారాయణ, భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు మరియు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ కారే కావాలి.. కేసీఆరే కావాలి" నినాదం గల్లీ గల్లీలో వినిపిస్తోంది

**ఆర్మూర్/ నందిపేట్ (ప్రజా జ్యోతి) మే 27 :** తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. "మళ్లీ కారే కావాలి.. కేసీఆరే కావాలి" అనే నినాదం ప్రజల్లో బలంగా వినిపిస్తోందని పేర్కొన్నారు. ఆర్మూర్‌లోని ఎస్ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. రైతులు పండించిన వడ్లు, మక్కలను వెంటనే కొనుగోలు




చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడినా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి చేసిందని, ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఏం ఎల్ ఏ వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా,వి.జి. గౌడ్, క్రిశాంక్, విజయ భారతి, రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి, రెవెన్యూ సదస్సుల పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)** సీసీఎల్ఏ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ,రెవెన్యూ సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి 2026 జూన్ 4వ తేదీ లోపు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా దరఖాస్తుల పరిష్కారం పూర్తి కాకపోతే సంబంధిత అధికారులు తమ సిబ్బందితో కలిసి ఐడీఓసీ–కలెక్టరేట్‌లో హాజరై జూన్ 5 , 6 తేదీల్లో పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా సాదాబైనామా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతి పోలీసులకు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతుంది



ఏఎస్సై నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన టి. మధుసూదన్ రావుకు పదోన్నతి చిహ్నాలు అలంకరించిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం బీబీపేట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తూ (ఎస్సై)గా పదోన్నతి పొందిన టి. మధుసూదన్ రావు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన ఎస్సై టి. మధుసూదన్ రావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన యూనిఫాంపై పదోన్నతి చిహ్నాలు స్వయంగా అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పదోన్నతులు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా సమాజం పట్ల మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. "పదోన్నతి అనేది కేవలం హోదా మార్పు మాత్రమే కాదు... ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే బాధ్యత కూడా. ప్రమోషన్ పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో, జవాబుదారీతనంతో పనిచేస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి" అని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని నూతన ఎస్సైకి దిశానిర్దేశం చేశారు.

# కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి



: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ ద్వారా వెహికల్స్ సంఖ్యను పెంచాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు మరియు జొన్న కొనుగోళ్ల కోసం అవసరమైన వెహికల్స్‌ను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఇంకా జొన్న కొనుగోలు ప్రక్రియ పూర్తి కాని కేంద్రాలలో వెంటనే ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న టాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సీఎంఆర్ కొరకు ఏర్పాటు చేసిన వాహనాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించి ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**కామారెడ్డి ప్రతినిధి మే 27. (ప్రజాజ్యోతి)**



మాచారెడ్డి మండలం ఘన్పూర్ (ఎం) గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస చారి, సాక్షి జర్నలిస్ట్ వేణు గోపాలచారి తల్లి గత మూడు రోజుల పరమవదించారు. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల బాలచంద్రం, గ్రామ నాయకులు మల్లేష్ యాదవ్, దయాకర్ రావు, రాజు, రమేష్, దేవరాజు, తదితరులు ఉన్నారు.

# తడిసిన కుప్పలను పరిశీలించిన జాజల

**ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని డిమాండ్**

**మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**



**సదాశివనగర్, మే 27 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్ గ్రామంలో అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఎన్నో ఆశలతో పండించిన వరి పంటను కోత కోసి, కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేసి పొలాల వద్ద మరియు గ్రామ శివార్లలో కుప్పలుగా నిల్వ ఉంచిన వడ్లు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి పూర్తిగా తడిసిముద్దయ్యాయి. దీంతో రైతుల కష్టం నీటిపాలై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చిన సమయంలో ప్రకృతి విపత్తు రూపంలో అకాల వర్షాలు రావడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో వడ్ల కుప్పలు నీటిలో నానిపోవడంతో మొలకెత్తే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులతో అప్పులపాలైన రైతులకు ఈ వర్షాలు మరింత భారంగా మారాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేకపోవడం, వడ్ల కొనుగోళ్లు ఆలస్యం కావడం వల్లే తమ పంట బయట ఉండిపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ధర్మారావుపేట గ్రామాన్ని సందర్శించి వర్షానికి తడిసిన వడ్ల కుప్పలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసిన ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఏడిస్తే దేశం ఏడుస్తుందని, రైతును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే గుర్తించి తక్షణ పరిహారం అందించాలని జాజల సురేందర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని కోరారు. తడిసిన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేకంగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు సంవత్సరం పొడవునా కష్టపడి పండించిన పంటను కాపాడేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గోదాములు, టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు సరిపడా లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో రైతులు ఇబ్బందులు పడకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు. గ్రామ సర్పంచ్ ఉమర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అన్నదాతల కంట కన్నీరు

కొనుగోలు కేంద్రాలు తెరవడంలో జాప్యం

భారీ వర్షానికి తడిసిన ధాన్యం

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సాయ గౌడ్



డిమాండ్

**సదాశివనగర్, మే 27 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అన్ని గ్రామాలలో అన్నదాతల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది చేతికి వచ్చిన పంట కల్లాల్లో తడిసి ముద్ద అవుతుంటే ఏమి తోచక తెలియని పరిస్థితిలో అన్నదాత కన్నీరు మున్నీరు అవుతున్నారు. మండల కేంద్రంలోని రైతులను పలకరించగా రైతులు మాట్లాడుతూ ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం నెల రోజులు దాటిన ఇంకా కల్లాల వద్ద ధాన్యం ఉండడం వల్ల రైతులు ఆవేదన తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా లారీలు రాకపోవడం హమాలీలు లేకపోవడం వలన ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని లారీలను తొందర తొందరగా పంపిస్తూ హమాలీలను పెంచి ధాన్యాన్ని సేకరించవలసిందిగా రైతులు కోరడం జరిగింది. తడిసిన మక్కలను ఎలాంటి నిబంధన లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి అని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కలాలి సాయ గౌడ్. అన్నారు.

# టీబీ నిర్ధారణ శిబిరం

డాక్టర్ సురేష్




రామారెడ్డి మే 27( ప్రజా జ్యోతి) అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో టిబి నిర్ధారణ శిబిరం బుధవారం డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ శిబిరంలో మొత్తం 120 మంది ప్రజలు పాల్గొన్నారు. అందులో 82 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించబడినవి. పరీక్షల నివేదికలను తదుపరి రోజు లబ్ధిదారులకు అందజేయబడును. కొంతమంది రోగులకు వారి లక్షణాలు మరియు ఆరోగ్య పరిస్థితిని బట్టి మందులు అందించబడినవి. అలాగే స్పుటమ్ నమూనాలు కూడా సేకరించబడినవి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ. నర్సిములు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, హెల్త్ ఎడ్యుకేటర్ జార్జ్, టిబి క్యాంప్ సూపర్వైజర్ చంద్రకాంత్, ఎక్స్‌రే టెక్నీషియన్ సతీష్, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుల బతుకులు ఆగమాగం

**రైతులు పండించిన పంటలను కొనుగోలు లో జాప్యం ఎందుకు**

**నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి**

**మాజీ జెడ్పిటిసి పడిగెల డిమాండ్**



**సదాశివనగర్, మే 27 (ప్రజాజ్యోతి)** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల రైతుల బతుకులు ఆగమాగం అయ్యాయి

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు వర్షం నీళ్లలో తడిసి తేలియాడడంతో రైతులు కన్నీళ్లు పెడుతున్నారు.

బుధవారం బారాస సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. మండలంలోని పద్మాజివాడి,బొంపల్లి,కల్వరాల్,మల్లుపేట్ సదాశివనగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించగా రైతులు కన్నీరు పెడుతున్నారు.

పద్మాజివాడి సొసైటీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున రైతులు ఆందోళనకు దిగారు లారీలు రాక నెల రోజుల నుంచి కాంటల్ చేసిన ధాన్యం కూడా కల్లాల వద్ద ఉండటం వల్ల వర్షానికి నానిపోయాయని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు

తడిసిన ధాన్యాన్ని పరిశీలించవలసిన అధికారులే రైతుల బాధలు చూసి దూరం నుంచే దొడ్డదారిన వెళ్ళిపోతున్నారు

ఒకపక్క మండలంలోని దాదాపు పదిహేను వేల క్వింటాళ్ల దాన్యము తరలించలేకపోవడం వల్ల వర్షాలకు తీవ్ర నష్టం జరిగింది ఏది ఏమైనా గత పది ఏళ్ల పాలల్లో వ్యవసాయం పండుగ లెక్క ఉండగా మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం దండగ మార్చిందని మాజీ జెడ్పిటిసి ఆరోపించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఆయన అధికారులతో ఫోన్లో మాట్లాడగా లారీలు ఏర్పాటు చేసి దాన్యం తరలిస్తామని సమాధానం ఇస్తున్నారు మండలంలో మల్లుపేట్ గ్రామంలో 200 సంచుల తూకం వేయగా చేసిన వరి ధాన్యం నీళ్లలో పూర్తిగా తడిచిపోయింది దీంతో రైతులు గడ్డమీది నడిపి గంగారం. బుచ్చయ్య. కుక్కల రాజయ్య. మారుపాక చిన్న గంగయ్య. పోతరాజు చిన్న రాజ్యాలు. శ్రీశైలం ధాన్యాన్ని నీళ్లలో నుంచి సంచులను బయటకు తీస్తున్నారు. వారికి కూడా మాజీ జెడ్పిటిసి ధైర్యం చెప్పి అక్కడి నుండి అధికారులతో మాట్లాడారు ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల బతుకులు ఆగమయ్యాయని సింగిల్ విండోలలో సిబ్బంది తమ ఇష్టానుసారంగా ధాన్యాన్ని పంపుతున్నారని ముందుగా సెంటర్ కు తెచ్చిన రైతులను కాదని పాలకవర్గ సభ్యులు పంపిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు కూడా ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# జీలుగ విత్తనాల పంపిణీ



**రామారెడ్డి మే 27 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయశాఖ అనుబంధ ఆధ్వర్యంలో జీలుగు (పచ్చి రొట్టె) విత్తనాలను బుధవారం ఏవో భాను శ్రీ , ఏఈఓ రాకేష్, అన్నారం ఏఈఓ సూర్య ప్రకాష్, ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కో-ఆపరేటివ్ సహకారం సంఘం ఆధ్వర్యంలో పంపిణీ ప్రక్రియను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి రావుఫ్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు రంగు రవీందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పశుపతి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, కటికే సాయి, తదితరులు పాల్గొన్నారు.


# ఫోటోలకే హాజరు.. పనికి డుమ్మా......!



**బిచ్కుంద (ప్రజాజ్యోతి ) 27 మే**

మద్నూర్ మండలం పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పని చేయకుండా కేవలం ఉదయం, మధ్యాహ్నం చీవీమీ ఫోటోలు దిగి హాజరు నమోదు చేసుకొని ప్రభుత్వ డబ్బులు దోచుకుంటున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పనికి వెళ్లిన కూలీలు ఉదయం ఫోటో దిగిన వెంటనే ఇంటికి వెళ్లిపోతూ, మధ్యాహ్నం మళ్లీ ఫోటో కోసం మాత్రమే హాజరవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఉదయం వెళ్లిపోయిన కూలీలకు మధ్యాహ్నం ఫోటో కోసం ఫీల్డ్ అసిస్టెంట్లే ఫోన్లు చేసి పిలిపిస్తున్నారన్న సమాచారం బయటకు వస్తోంది.ఎండ తీవ్రత పెరుగుతున్నా... కొంతమంది కూలీలు అసలు పని చేయకుండానే తప్పుడు హాజరు నమోదు చేసి వేతనాలు పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఉపాధి హామీ పథకం అసలు ఉద్దేశ్యమే ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. ఇక ఎండ తీవ్రత పెరుగుతున్నా పని ప్రదేశాల్లో కూలీలకు మజ్జిగ, ాాా ప్యాకెట్లు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కూలీల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేసున్నారు.

# సర్వసభ్య సమావేశం ఏర్పాటు



**సదాశివనగర్, మే 27 (ప్రజాజ్యోతి)** మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షురాలు బాలంబాయి. అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం ప్రసాద్. ఒకటంలో తెలిపారు. ఏపీఎం ప్రసాద్. మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బ్యాంకు లింకేజీ 5 కోట్ల 71 లక్ష రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల గత సీజన్ కమిషన్ చెక్కులు 06 లక్షల 50 వేల రూపాయలను పంపిణీ చేసుకోవడం జరిగింది. ఫామ్ సబ్జెక్టులో భాగంగా 05 లక్షల 60 వేల రూపాయల యూనిట్లను గ్రౌండ్ చేసుకోవడం కోసం సిద్ధంగా ఉంచడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు వివో అధ్యక్షురాళ్లను మరియు ఇద్దరు వివో లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు బాలంబాయి. సీసీలు ఎమ్మెస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గణిత శాస్త్ర అధ్యాపకురాలు కు డాక్టరేట్

**పరిశోధనా రంగంలో ప్రతిభ చాటిన గురుకుల అధ్యాపకురాలు**

**నానో ద్రవాలు, హైబ్రిడ్ నానో ద్రవాల అయస్కాంత ద్రవగతి**

**డాక్టరేట్ సాధించిన శ్రీలత**



**సదాశివనగర్, మే 27 (ప్రజాజ్యోతి)** విద్యా రంగంలో సేవలందిస్తూ పరిశోధనా రంగంలోనూ ప్రతిభ కనబరిచిన గణిత శాస్త్రంలో కస్ప శ్రీలత డాక్టరేట్ సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రిన్సిపల్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో గణిత శాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న కస్ప శ్రీలత హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత మరియు గణాంక శాస్త్ర విభాగం నుండి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి పర్యవేక్షణలో ఆమె "నానో ద్రవాలు, హైబ్రిడ్ నానో ద్రవాలు అయస్కాంత ద్రవగతి ప్రవాహ విశ్లేషణ" అనే సమకాలీన, శాస్త్రీయ ప్రాధాన్యత కలిగిన అంశంపై లోతైన పరిశోధనలు నిర్వహించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో నానో టెక్నాలజీకి పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ద్రవగతి శాస్త్రంలో నానో ద్రవాల ప్రవర్తన, అయస్కాంత క్షేత్రాల ప్రభావం, ఉష్ణ ప్రసరణ సామర్థ్యాలు, పారిశ్రామిక మరియు సాంకేతిక వినియోగాలపై ఆమె సమగ్ర అధ్యయనం చేశారు. పరిశోధనలో భాగంగా సాంకేతిక విశ్లేషణలు, గణిత నమూనాల రూపకల్పన, వివిధ పరిస్థితుల్లో నానో ద్రవాల ప్రవాహ లక్షణాలపై అధ్యయనం చేసి పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో గీతం విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది.
విద్యార్థినులకు బోధన చేస్తూనే పరిశోధన రంగంలోనూ విశేష కృషి చేసి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న గురుకుల విద్యాసంస్థలో పనిచేస్తూ ఉన్నత విద్యా లక్ష్యాలను సాధించడం ఇతర అధ్యాపకులకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. "శ్రీలత సాధించిన ఈ విజయం కళాశాలకు గర్వకారణం. ఆమె పరిశోధనలు భవిష్యత్తులో శాస్త్రీయ రంగానికి ఉపయోగపడతాయి. విద్యార్థినులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి" అని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి మాట్లాడుతూ, బోధనతో పాటు పరిశోధనలపై ఆసక్తి కనబరిచి పీహెచ్‌డీ సాధించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది శ్రీలతను ఘనంగా అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కస్ప శ్రీలత సాధించిన ఈ ఘనతతో కళాశాలలో ఆనంద వాతావరణం నెలకొంది. విద్యార్థినులు, సహచర అధ్యాపకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి విద్యా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# అకాల వర్షంతో కోటలపల్లి రైతులకు తీరని నష్టం

**తడిసి ముద్దైన వడ్ల కుప్పలు -- కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆవేదన**

**లారీలు రాక కాంటాలు నిలిచివేత**

**ప్రభుత్వమే వెంటనే ఆదుకోవాలి : సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్**



**కామారెడ్డి రూరల్, మే 27 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం కోటలపల్లి గ్రామంలో అకాల వర్షం రైతుల ఆశలను నీరుగార్చింది. కష్టపడి పండించిన వరి పంటను విక్రయించి అప్పులు తీర్చుకోవాలని భావించిన రైతులకు ప్రకృతి తీవ్ర దెబ్బ కొట్టింది. గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వడ్ల కుప్పలు అకాల వర్షానికి తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతులు తమ వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రోజుల తరబడి ఎదురుచూస్తున్నప్పటికీ, లారీలు సకాలంలో రాకపోవడంతో కాంటాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వడ్లు కేంద్రాల వద్దే పేరుకుపోయాయి. ఇదే సమయంలో కురిసిన అకాల వర్షం కారణంగా వడ్ల కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. కొంత ధాన్యం మొలకెత్తే పరిస్థితికి చేరిందని రైతులు వాపోతున్నారు. "పంట పండించడానికి అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేశాం. పగలు రాత్రి కష్టపడి పంట కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చాం. ఇప్పుడు వర్షంతో ధాన్యం తడవడంతో మా పరిస్థితి దయనీయంగా మారింది" అంటూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వడ్లను రక్షించేందుకు సరిపడా టార్పాలిన్లు లేకపోవడం, గోదాముల కొరత, లారీలు ఆలస్యంగా రావడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు చెబుతున్నారు. వర్షం ప్రారంభమైన వెంటనే రైతులు తమ వడ్లను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించారు. కొందరు రైతులు రాత్రంతా కొనుగోలు కేంద్రాల వద్దే ఉండి వడ్లపై కవర్లు కప్పే ప్రయత్నం చేసినప్పటికీ భారీ వర్షం కారణంగా ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఆవేదనకర దృశ్యాలు కనిపించాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ మాట్లాడుతూ రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, టార్పాలిన్లు, గోదాముల వంటి సౌకర్యాలను వెంటనే కల్పించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అకాల వర్షం మరింత భారంగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మహిళా రోగికి చైనా నుంచి రిమోట్ రోబో సర్జరీ

**హైదరాబాద్ :** చైనాలో ఉన్న వైద్యుడు హైదరాబాద్లోని మహిళ(57) మూత్రనాళానికి తొలిసారి రోబో సహాయంతో శస్త్రచికిత్స చేశారు. దాదాపు 3,900 కి.మీ. (వైమానిక) దూరంలో ఉన్నా... అధునాతన సాంకేతికత సాయంతో చేసిన ఈ రోబోటిక్ సర్జరీ వైద్యరంగంలో కొత్తదారులకు తలుపులు తెరిచింది. సంబంధిత వివరాలను హైదరాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ(ఏఐఎన్ఐయూ) బంజారాహిల్స్ ఎండీ, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్ వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన మహిళకు మూత్రనాళం ఇరుకుగా మారడంతో మూత్ర విసర్జనలో తరచూ ఇబ్బంది పడుతున్నారు. గతంలో స్టెంటింగ్ ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించినా, సమస్య పునరావృతమైంది. పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం... సాధారణ మూత్ర ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి యాంటీ రిఫ్లక్స్ యూరెటరిక్ ఇంప్లాంటేషన్ చేయాలని నిర్ణయించింది. రోబోటిక్ టెలిసర్జరీపై జరిగిన ఓ కాన్ఫరెన్స్ కోసం చైనాలోని వూహాన్ నగరానికి వెళ్లిన ఏఐఎనీయూ వైద్యుడు డాక్టర్ సయ్యద్ ఎండీ గౌస్... అక్కడి నుంచే హైదరాబాద్లో ఉన్న తమ రోగికి రోబో సాయంతో సర్జరీ చేసేందుకు సిద్ధమయ్యారు. "5జీతో అనుసంధానమైన రోబోటిక్ సాంకేతికతను ఉపయోగించి 100 మిల్లీ సెకన్ల కంటే తక్కువ లాటెన్సీ (అక్కడి నుంచి ఇక్కడికి సిగ్నల్స్ చేరే సమయం)తో ఈ నెల 18న సర్జరీని రియల్టైంలో పూర్తిచేశాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. రోగి సమ్మతితోపాటు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాం. తర్వాత వూహాన్లోని టోంగ్జీ ఆసుపత్రిలో ఒక వైద్య బృందాన్ని, హైదరాబాద్లోని ఏఐఎనీ? ఆసుపత్రిలో మరో నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచాం. ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే హైదరాబాద్లోని వైద్యులు సర్జరీ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశాం. తొలుత హైదరాబాద్లోని రోగి దగ్గర రోబో చేతులు, హెచ్ఎ 3డీ కెమెరాలు అమర్చాం. వూహాన్ ఆసుపత్రిలో రోబో కన్సోల్ నుంచి రియల్ టైమ్-3డీ ఇమేజ్ను చూస్తూ రోబో చేతులను నియంత్రిస్తూ 90 నిమిషాల్లోనే సర్జరీని విజయవంతంగా పూర్తి చేశాం" అని డాక్టర్ గౌస్ వివరించారు. నిపుణుల కొరతను ఎదుర్కొంటున్న చిన్న పట్టణాల్లోని రోగులకు ఇలాంటి రిమోట్ కంట్రోల్ రోబో సర్జరీలు ఎంతో మేలు చేస్తాయని ఏఐఎనీ? ఎండీ డాక్టర్ మల్లికార్జున తెలిపారు.

## కొండాపూర్ ఆర్టీయే కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**రంగారెడ్డి :** కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు డిఎస్పీ లు నలుగురు ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. పెండింగ్ ఫైల్స్, వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్న తీరు, పై అధికారుల విచారణ జరిగింది. విధుల్లో వున్నా అధికారులను, ఫైల్స్ ను ఏసీబీ అధికారులు పరిశీలించారు. ఆర్టీఏ ఏజెంట్స్, డ్రైవింగ్స్ స్కూల్ నిర్వాహకులను విచారించారు. ఎజెంట్స్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్,ఇతర రిజిస్ట్రేషన్స్ అక్రమంగా నడుస్తున్నాయనే సమాచారంతో తనికీలు నిర్వహించారు.

## మహిళల సౌకర్యాలే లక్ష్యం.. సీతాయిపల్లిలో భవనాలకు శ్రీకారం



**గాంధారి, మే 27 (ప్రజాజ్యోతి)** గ్రామీణ మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవనం, అంగన్వాడీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం భూమిపూజ నిర్వహించారు. మహిళా సంఘ భవనానికి రూ.10 లక్షలు, అంగన్వాడీ భవనానికి రూ.12 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు అత్యంత అవసరమని తెలిపారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, రికార్డులు భద్రపరచుకోవడానికి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామాల పర్యటనల్లో తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. అందుకే ప్రతి గ్రామానికి మహిళా సంఘ భవనాలు మంజూరు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.తమ గ్రామానికి తక్కువ సమయంలోనే మహిళా సంఘ భవనం మంజూరు చేయడంతో సీతాయిపల్లి మహిళా సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అంజాద్ ఖాన్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయానికి సీసీ రోడ్డు

ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలీలు



**గాంధారి, మే 27(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని నారాయణగిరి కొండపై ఉన్న శివభక్త మార్కండేయ ఆలయానికి సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ గాంధారి పద్మశాలి సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేశారు. ఆలయానికి వెళ్లే రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు. దీంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, క్యాతం కృష్ణ, సామల రాజు, తాటిపాముల శివ, సామల విజయ్, కొమ్ముల నారాయణ, శ్రీహరి, సంతోష్, శ్రీనివాస్, నర్సింలు, సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండ

విద్యుత్ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



**గాంధారి, మే 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల పరిధిలో విద్యుత్ ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం అందజేశారు.ముదెల్లి గ్రామానికి చెందిన శకుంతల (భర్త హన్మండ్లు), చాద్మల్ గ్రామానికి చెందిన మాలవత్ సోను (భర్త గోపాల్) కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ సభ్యులను కోల్పోవడం తీవ్ర విషాదకరమని, ఆ లోటును ఎవ్వరూ భర్తీ చేయలేరన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అవసరమైన ప్రతి సందర్భంలో సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా మండల మహిళా సమాఖ్య మహాసభ

మహిళా శక్తి భవనాలకు ఎమ్మెల్యే భూమిపూజ





**గాంధారి, మే 27 (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గాంధారిలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు హాజరై మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతాయపల్లి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు వసుంధర, మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్, గాంధారి సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ సాయికుమార్ పాల్గొన్నారు.అదనపు డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఎం నూకల శ్రీనివాస్, ఏపీఎం ప్రసన్నకుమార్ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై వివరించారు.జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మండల సమాఖ్య కార్యదర్శి అంబాలక్ష్మి, కోశాధికారి కవిత, సిబ్బంది, సీసీలు గొర్రె రాములు, రాజయ్య, కాశీనాథ్ గౌడ్, రమేష్, శేఖర్, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# సనాతన ధర్మం, మైథలాజికల్ టచ్‌తో శ్రద్ధాదాస్ 'త్రికాల'

టాలీవుడ్‌లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన శ్రద్ధాదాస్, 'ఆర్య 2', 'గుంటూరు టాకీస్', 'ఏక్ మినీ కథ', 'డిక్టేటర్', 'నాగవల్లి' వంటి చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు 'త్రికాల'లో మరో విభిన్నమైన పాత్రలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. మణి తెల్లగూటి కథ, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాధిక--శ్రీనివాస్ నిర్మించగా, చాగంటి ప్రొడక్షన్ ఎల్ఎల్‌పీ(ఞా) ప్రపంచవ్యాప్తంగా మే 28న విడుదల చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలు ప్రేక్షకుల్లో సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ముఖ్యంగా అడవి నేపథ్యంలో రూపొందించిన విజువల్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, వెన్నులో వణుకు పుట్టించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ట్రైలర్‌ను బట్టి చూస్తే ఇది కేవలం సాధారణ హారర్ చిత్రం కాకుండా దైవిక శక్తులు, అతీత శక్తుల మధ్య జరిగే సస్పెన్స్‌భరితమైన మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ...'ప్రపంచంపై చీకటి కమ్ముకున్న సమయంలో వెలుగుగా అవతరించే ఒక శక్తి చుట్టూ 'త్రికాల' కథ సాగుతుంది. సనాతన ధర్మంలోని కొన్ని ఆధ్యాత్మిక అంశాలను థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఇప్పటికే ట్రైలర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులకు ఇది సరికొత్త అనుభూతిని అందిస్తుంది' అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ...'మైథలాజికల్ టచ్‌తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సంస్కృతి, ఆధ్యాత్మికత, థ్రిల్ అంశాల సమ్మేళనంగా రూపొందిన 'త్రికాల' ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది'అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి 'అర్జున్ రెడ్డి', 'యానిమల్', 'స్పిరిట్' వంటి చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆయన అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది.

# రామ్ చరణ్‌పై ట్రోలింగ్‌కు జగపతి బాబు కౌంటర్.. అది పనిలేని వాళ్ల పనే అంటూ కామెంట్..



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కు తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు.
జగపతి బాబు మాట్లాడుతూ.. "ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారు" అని అన్నారు.అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. "ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. "ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారు" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రామ్ చరణ్‌ను సరికొత్త అవతారంలో చూపించనున్న ఈ స్పోర్ట్స్ డ్రామాపై అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. విడుదలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ప్రమోషన్స్ మరింత జోరుగా కొనసాగుతున్నాయి.



# రామ్ పోతినేని - అనిల్ రావిపూడి క్రేజీ కాంబో ఫైనల్.. దశాబ్దం నిరీక్షణకు ముగింపు

తెలుగు చిత్ర పరిశ్రమలో వినోదం, కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అనీల్ రావిపూడి, తన ఎనర్జీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న హీరో రామ్ పోతినేని కలయికలో సినిమా వస్తే ఎలా ఉంటుందో అన్న ఆసక్తి అభిమానుల్లో చాలా కాలంగా ఉంది. ఇప్పుడు ఈ ఆసక్తికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ క్రేజీ కాంబినేషన్ త్వరలోనే పట్టాలెక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ కాంబినేషన్ చాలా ఏళ్ల క్రితమే సెట్స్‌పైకి రావాల్సి ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దర్శకుడు అనిల్ రావిపూడి గతంలో తెరకెక్కించిన రాజా ది గ్రేట్ కథను మొదట రామ్ పోతినేనిని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేశారట. ఆ కథను రామ్‌కు వినిపించినప్పటికీ, అప్పట్లో వరుస మాస్ యాక్షన్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆయన ఆ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లలేదని సమాచారం. తరువాత ఆ కథ హీరో రవితేజ వద్దకు వెళ్లి భారీ విజయాన్ని అందుకుంది. అప్పటి నుంచి రామ్ -- అనిల్ రావిపూడి కాంబినేషన్ ఎప్పుడు సెట్స్‌పైకి వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, అనిల్ రావిపూడి ఇటీవల రామ్‌కు ఒక కొత్త కథా లైన్ వినిపించగా, అది ఆయనకు బాగా నచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నప్పటికీ, వాటిని పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా ప్రారంభం కానుందని టాక్ వినిపిస్తోంది.అలాగే ఈ చిత్రాన్ని 2027 దసరా సందర్భంగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ప్రస్తుతం రామ్ పోతినేని తన కెరీర్‌లో కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగానూ కొత్త ప్రయాణం ప్రారంభిస్తున్నారు. ఆయన కెరీర్‌లో 23వ చిత్రంగా రూపొందనున్న =ూూూ 23 స్టైలిష్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న ఈ చిత్రంలో రామ్ 'వీర' అనే పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.

# తనకంటే 21 ఏళ్లు పెద్దవాడైన మిలింద్ సోమన్‌తో బ్రేకప్.. ఎట్టకేలకు నోరు విప్పిన బాలీవుడ్ నటి

ప్రముఖ మోడల్, నటుడు, ఫిట్‌నెస్ ఐకాన్ మిలింద్ సోమన్‌తో తనకున్న పాత ప్రేమాయణం గురించి ఎట్టకేలకు నోరు విప్పింది బాలీవుడ్ నటి షహానా గోస్వామి. ఇటీవల ఒక వీడియో పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె తన రిలేషన్‌షిప్ విషయాల గురించి, మిలింద్‌తో బ్రేకప్ గురించి పంచుకుంది. తాను మొదట్లో మిలింద్‌కు ఒక అభిమానిని అని, ఆ ఆరాధన నుంచి మొదలైన మా ప్రయాణం డేటింగ్ వరకు ఎలా వెళ్లిందో షహానా చెప్పుకొచ్చింది. నాకు 16-17 ఏళ్ల వయసున్నప్పుడు ఢిల్లీలో మిలింద్ నటించిన ఒక సినిమాను చూసి ఆయన మాయలో పడిపోయాను. ఎలాగైనా ఆయనతో మాట్లాడాలని ఇంటర్నెట్‌లో వెతకగా, మిలింద్ ల్యాండ్‌లైన్ నంబర్ దొరికింది. ఆ నంబర్‌కు ఫోన్ చేయగా.. పేజర్ మెషీన్‌లో మిలింద్ తన మొబైల్ నంబర్‌ను వదిలివెళ్లారు. ఆ నంబర్‌కు షహానా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మెసేజ్ చేయగా, మిలింద్ వెంటనే స్పందించారు. అయితే, ఆ తర్వాత దాదాపు ఆరేళ్ల పాటు వారిద్దరూ ఫోన్‌లో మాట్లాడుకోలేదు, కేవలం మెసేజ్‌ల ద్వారానే టచ్‌లో ఉన్నారు. కాలేజీ చదువుల కోసం షహానా ముంబైకి వచ్చిన తర్వాత, ఇద్దరూ సింగిల్‌గా ఉన్న సమయంలో మళ్లీ కలిసి డేటింగ్ ప్రారంభించారు. మిలింద్ సోమన్‌తో డేటింగ్ చేసే సమయానికి ఆతడి వయసు 43 ఏళ్లు కాగా, షహానా 20లలో ఉంది. అయితే వీరి డేటింగ్‌పై అప్పట్లో విమర్శలు రాగా.. దీనిపై షహానా స్పందిస్తూ.. నేను ఆ వయసు తేడాను ఎప్పుడూ గుర్తించలేదు. నా వయసు కంటే నేను చాలా ఉన్నతంగా ఆలోచించేదాన్ని. మా కుటుంబంలో కూడా అందరం స్నేహితుల్లా ఉంటాం కాబట్టి ఈ విషయం ఇంట్లో చెప్పడానికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు అని పేర్కొన్నారు. ఇక 2013లో వీరిద్దరూ విడిపోవడానికి గల కారణాన్ని షహానా బయటపెడుతూ.. చివరి క్షణం వరకు మా ఇద్దరి మధ్య ఎంతో ప్రేమ ఉంది. కానీ కొన్నిసార్లు బంధాలు అనుకున్నట్లు సాగనప్పుడు వాటిని వదిలేయడమే మంచిది. నేను సాంప్రదాయ బంధాలలో ఇమడలేనని నాకు అర్థమైంది. నేను ప్రేమిస్తాను, కానీ స్వేచ్ఛను అంతకంటే ఎక్కువగా కోరుకుంటాను. ఒకరిని బంధించి ఉంచడం ప్రేమ అనిపించుకోదు. మా ఇద్దరి ఆలోచనలు వేరుగా ఉన్నాయని, భవిష్యత్తుపై మా అంచనాలు కలవడం లేదని గ్రహించి పరస్పర అంగీకారంతోనే విడిపోయాం అని షహానా చెప్పుకొచ్చారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967